నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం 20 సెప్టెంబర్ 2023 www.navatelangana.com

కార్యకర్తల కుటుంబానికి అండగా బీఆర్ఎస్



గండీడ్ : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దవార్వాల్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన బొక్క రాములుకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున పార్టీ తరఫున మంగళవారం రూ.2లక్షల చెక్కును ఆయన కుటుంబసభ్యులకు పరిగి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు ఉప్పరి గోపాల్, గ్రామ సర్పంచ్ లలిత చెన్నారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య, మండల సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,పట్లోళ్ల రమేష్ రెడ్డి, బంటు నరసప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెమ్స్ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభ



మహమ్మదాబాద్ : జాతీయస్థాయిలో నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ఏటీఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి మహాలక్ష్మి, 9వ తరగతి సమీయా విద్యార్థినులకు జాతీయ స్థాయిలో మూడవ ర్యాంకు సాధించారు. సోమవారం హైదరాబాదులోని అవధాన సరస్వతి పీఠం అవదన్న అధిపతి మాడుగుల నాగఫణి శర్మ ఆధ్వర్యంలో విద్యార్థినులను సన్మానించి, అవార్డు అందజేశారు. విద్యార్థినులకు రూ. 2500, 2000ల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండర్ సుదర్శన్ ఆచార్య, ఎమ్మెల్సీ వాణిదేవి, ప్రైవేట్ విద్యా సంస్థల జాతీయ అధ్యక్షులు సయ్యద్ శ్యాముల్ హైమద్, తస్మా రాష్ట్ర అధ్యక్షుడు పాపిరెడ్డి,సెమ్స్ కన్వీనర్ రామ చంద్రారెడ్డి, కో కన్వీనర్ ఎస్ ఎన్ రెడ్డి, మహబూబ్నగర్ జిల్లా ట్రస్మ అధ్యక్షుడు ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్ జీ, ఉమ్మడి గండిడ్ మండల ట్రస్మా అధ్యక్షుడు అంజిరెడ్డి పరిగి జనరల్ సెక్రటరీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు మహిళా బిల్లు ..

సాధికారత దిశగా ..

- సాంకేతిక కారణాల బూచి చూపి బిల్లును అడ్డుకోవద్దు
- అనేక పోరాటాల ఫలితంగానే మహిళా బిల్లు



నవతెలంగాణ మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆధిపత్యం ఎక్కువ కావడం, మహిళల ప్రాధాన్యత తగ్గుతూ ఉండటంతో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రాధాన్యత పెరిగింది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లోని మొత్తం సీట్లలో మూడింట ఒకవంతు మహిళలకు రిజర్వ్ చేయా లనే ఉద్దేశంతో ఈ బిల్లును కేంద్రం తీసుకొస్తోంది.దాదాపు 27 ఏళ్లుగా పెండిం గ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోడీ ప్రభుత్వం మళ్లీ తెరపైకి తీసుకు వచ్చింది. ఎన్నో దశాబ్దాల కలను సాకారం చేసేందుకు ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రస్తుతం కొడంగల్ షాద్నగర్ రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వస్తాయి. 12 ఎమ్మెల్యే స్థానాలలో నాలుగు స్థానాలు మహిళలకు కేటాయించాల్సి ఉంది. రెండు ఎంపీ స్థానాలు నాలుగు ఎమ్మెల్సీలు సైతం ఉన్నారు. ఇందులోనూ మూడింట ఒక శాతం రిజర్వేషన్ల అమ లు చేయాల్సి ఉంది. పార్ల మెంటు అసెంబ్లీతోపాటు సర్పంచులు , జెడ్పీటీసీలుచ, ఎంపీపీలు ఇతర ప్రతి రంగంలోనూ 33 శాతాన్ని అమలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ వాణిదేవి తప్పా ఎమ్మెల్యేలలో ఎంపీలలో ఎవరూ మహిళలు లేరు. ఇప్పటికీ రాజకీయరంగంలో మహిళలు 10 శాతం కూడా లేరు. మహిళా బిల్లు అమల్లోకి వస్తే అనేకమంది మహిళలు తెలివి తేటలను రాజకీ యాల్లో ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయి. వాస్తవానికి 1996, 1998, 1999, 2008, 2010లో ఈ బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చిన ప్పటికీ అనేక కారణాలతో వీగిపోయింది. ఇదే బిల్లు 2010లో పార్లమె ంట్ ముందుకు వచ్చింది. అప్పట్లో చాలా మంది ఎంపీలు ఈ బిల్లును వ్యతిరేకించారు. అనేక గందరగోళం మధ్య రాజ్యసభలో ఈ బిల్ పాస్ అయింది. కానీ లోక్‌సభలో ఈ బిల్లుకు బ్రేక్ పడింది. మరి కొన్ని నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. 27 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు.. మళ్లీ ఇప్పుడు తెరపైకి వచ్చింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేబినెట్ ఆమోదమే గాక పార్లమెంటు లోనూ బిల్లు పాసయ్యే అవకాశాలు ఉన్నాయి

మహిళా బిల్లును స్వాగతిస్తున్నాం..



మూడు దశాబ్దాలు కల నెరవేరింది. బీజేపీ ప్రభుత్వం ఎట్టకేలకు మహిళా బిల్లును ఆమోదించింది. స్వాతంత్ర్యం తర్వాత మహిళలకు మరో స్వాతం త్ర్యం వచ్చినట్లయితే. మహిళలు సాధికారికంగా జీవించే అంకం మొదలైంది. ఇప్పటికైనా పాలకులు బిల్లుపై ఎటువంటి ఎవరోధాలు సృష్టించ కుండా చిత్తశుద్ధితో అమలు చేయాలి.

– స్వర్ణ సుధాకర్ రెడ్డి , జెడ్పీ చైర్ పర్సన్, మహబూబ్నగర్.

33 శాతం రిజర్వేషన్ రావడం విజయమే



మహిళలకు నిజమైన గుర్తింపు లభించింది. అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఫలితంగా ఇట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చింది. 33శాతం రిజర్వేషన్ ఇచ్చి గౌరవించింది. మహిళలకు చేయూత ఇస్తే ఎటువంటి పనులైన సునాయాసంగా చేయగలరు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి అడ్డంకులు సృష్టించకుండా బిల్లును ఆమోదించి వచ్చే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో అమలు చేసేలా చూడాలి.

– శాంత కుమారి జడ్పీ చైర్ పర్సన్ నాగర్ కర్నూల్

మేమెంత మందిమో.. మాకు అంత వాటా



కేంద్రం 33శాతం రిజర్వేషన్ ఇచ్చి గొప్పలు చెబుతున్నారు. మాకు 50శాతం రిజర్వేషన్ కావాలి. అప్పుడే మేము ఎంత మందిమో మాకు అంత వాటా వస్తుంది. భర్త చాటు భార్యలుగా కాకుండా వీరిని సమున్నతంగా ఎదిగేలా చూడాలి. ఇప్పటికైనా కేంద్రం మహిళా బిల్లును చిత్తశుద్ధితో అమలు చేయాలి.

– చంద్రకళ , అంగన్‌వాడీల సంఘం జిల్లా నాయకురాలు

మహిళా బిల్లు ఆమోదించడం అత్యవసరం



రాజీవ్‌గాంధీ హయాంలో మొదలైన మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం ఇప్పటివరకు పొందలేదు. ప్రస్తుతం మహిళా వాటా లోక్‌సభలో 15శాతం, రాజ్యసభలో 14శాతంగా ఉంది. రాష్ట్ర అసెంబ్లీల వరకు చూస్తే 15శాతం ఏ రాష్ట్రంలో కూడా లేదు. అన్ని రంగాలలో, అవకాశాలలో సగ భాగాన్ని సాధిస్తున్న మహిళలు, ఈ రోజుల్లో కూడా రాజకీయ రంగంలో మహిళల పరిస్థితి ఏంటో పై గణాంకాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఈ దేశంలో వెనకబడిన వర్గాలలోకి మహిళలు వస్తారు.మహిళలకు రాజకీయ రంగంలో సమ ప్రాధాన్యం ఉండాలంటే తప్పనిసరిగా మహిళా రిజర్వేషన్ బిల్లు చట్ట రూపంలో రావాల్సిందే. ఈ బిల్లులో కూడా బీసీ, ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్ ఉండాల్సిందే. లేకపోతే ఇది కేవలం అగ్రకుల మహిళలకు తయారు చేసిన బిల్లు అవుతుంది.

– డాక్టర్ పెబ్బేటి విజయ, అసిస్టెంట్ ప్రొఫెసర్ , నాగర్ కర్నూల్

త్వరలో జాతీయ స్థాయి క్రీడలు

– మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్స్ ఆవరణలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియంలో త్వరలో జాతీయ స్థాయి క్రీడలను నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృ తిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డా వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ స్థాయి వసతులతో నిర్మించిన ఇండోర్ స్టేడియం పనులను మంత్రి పరిశీలించారు. ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. వాలీబాల్ అకాడమీ కోసం క్రీడాకారులకు అవసరమైన హాస్టల్ సౌకర్యాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ ట్రాక్ పనులను కూడా త్వరలో ప్రారంభమిస్తామని అన్నారు. క్రీడాకారుల స్వర్గధామంగా మహబూబ్ నగర్ ను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, కమిషనర్ ప్రదీప్ కుమార్, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

గండీడ్ మండలాన్ని..

వికారాబాద్ జిల్లాలో కలపాలని దీక్ష



గండీడ్ : గండీడ్ మండలం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉండడం వలన విద్యాపరంగా, ఉద్యోగపరంగా రాజకీయపరంగా చాలా నష్టపోతున్నామని, వికారాబాద్ జిల్లాలో గండీడ్ మండలం కొనసాగాలని మంగళవారం దీక్ష ప్రారంభించారు. దీక్షకు మద్దతుగా పరిగి మాజీ ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు వద్దురా వికారాబాద్ ముద్దురా అనే నినాదంతో మండల కేంద్రంలో వికారాబాద్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ రకాల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, సర్పంచ్ జితేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, బోర్ కృష్ణయ్య, మండలంలోని గ్రామాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. వికారాబాద్ జిల్లా సాధన సమితి, గండీడ్ మండల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు జంగల్ల లక్ష్మీవెంకట్, ప్రధాన కార్యదర్శి గాజుల రాములు, కొండగళ్ల వెంకట్, కోశాధికారి,ఎండీ. సిరాజ్, ఉపాధ్యక్షులు రఘు, రాములు, నరేందర్, బోడి వెంకటయ్య పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జీ పనుల పరిశీలన



జడ్చర్ల : పాత బస్ స్టాండ్ గాంధీ చౌక్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జీ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రైల్వే కాంట్రాక్టర్, అధికారులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి రైల్వే అండర్ బ్రిడ్జీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో రైల్వే బ్రిడ్జీ కారణంగా ప్రజల రాకపోకల విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతం చేయాలని సదరు అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దొరపల్లి లక్ష్మీ రవీందర్, కౌన్సిలర్లు, మూడ డైరెక్టర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాలది రామ్మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదోరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



జడ్చర్ల : అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 9 వ రోజు మంగళవారం స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ర్యాలీగా బయ లుదేరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టీ. సత్యయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగ న్వాడీ టీచర్లనకు పనిభారాన్ని పెంచిందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, బీఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని , వివిధ రకాల పనులు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని గ్రాట్యుటీ , ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 2017 లో కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500 టీచర్లకు , ఆయాలకు 750 రూపాయలు సిలిండర్ బిల్లు లు, అద్దె బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభా వతి, సరోజ, రాజ్యలక్ష్మి, పద్మ, కవిత, జ్యోతి ,హైమావతి, సావిత్రి ,మాణిక్యమ్మ ,రామ్ నర్సమ్మ, లక్ష్మమ్మ, ఎల్లమ్మ, జమిలి ,సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు

పోలీసులు కృషి చేయాలి : రాష్ట్ర డీజీపీ



మహబూబ్ నగర్ : శాంతిభద్ర ప్రదక్షణకై పోలీస్ శాఖ కృషి చాలా ముఖ్యమని రాష్ట్ర డీజీపీ అంజన్ కుమార్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం డీజీపీ శాంతి భద్రతల సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ లోని అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో పని చేయడం వలన నేరాల నిరోధన, నేర పరిశోధన, న్యాయస్థానాలలో శిక్షల ఖరారుతో పాటుగా పోలీస్ కార్యాలయాల ఆధునీకరణను పూర్తి చేసుకోగలమని అన్నారు. వివిధ సందర్భాలలో మన రాష్ట్ర పోలీసుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం కూడా సిబ్బంది ఘనతగా పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్.పీ కె నరసింహ ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. నేరాల నిరోధనకు నిరంతర కృషి చేస్తూ, నేరస్థులకు తగు శిక్ష పడేందుకు దర్యాప్తులో ఆధునిక పరిజ్ఞాన వినియోగిస్తున్నామని తెలిపారు. పోలీసు స్టేషన్ల నిర్వహణలో అధికారులు, సిబ్బందికి నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకుగానూ ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో వేగ నియంత్రికల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలు, రోడ్డు నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, బాల్య వివాహాలు, సాంఘీక దూరాచారాల నిర్మూలన, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పోలీసు కళా బృందముచే గ్రా మాలు, కళాశాలలు, పాఠశాలల్లో కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు. అదనపు ఎస్.పీ. ఎ.రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీ.ఎస్.పీ.లు మహేష్, రమణారెడ్డి, శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, రాంరెడ్డి, ఇన్స్పెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

మంచినీటికి కటకట

మహబూబ్‌నగర్ : మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని 25 వ వార్డులో గత నాలుగు రోజులుగా మంచి నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కే వీ పీ ఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యను మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం చేయడం లేదని పేర్కొన్నారు. స్లామ్ ఏరియాల్లోని ప్రజలు మిషన్ భగీరథ నీటి మీదనే ఆధారపడు తుంటారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి 25 వ వార్డు ప్రజలకు నల్లా నీటిని వదలాలని కోరారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- రిటైర్ బెనిఫిట్స్ పెంచాలి, గ్రాట్యువిటీ చెల్లించాలి
- వంట వార్పుతో అంగన్వాడీల నిరసన
- అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించాలి
- పీ. పరశురాములు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్



నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పీ. పరశురాములు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ దార్ కార్యాలయం ముందు వంటావార్పు చేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరిం చాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్‌లో కనీస వేతనం అమలు చేయాలని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో నీ స్కీం వర్కర్లకు ఆ చట్టం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని, పని భారం తగ్గించాలని సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాత్కాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం సరికాదన్నారు. ఉద్యోగ విరమణ సమయంలో టీచర్లకు రూ.10 లక్షలు, ఐదు లక్షలు హెల్పర్లకు పెన్షన్ ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలని కోరారు. డిమాండ్స్‌ను పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ వేతనంతో ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల పనులు చేస్తూ అంగన్వాడీలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడీ వ్యవస్థను విచ్చిన్నం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణకేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు . సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు చంద్రకళ రైతుసంఘం నాయకులు లక్ష్మణ్ ప్రభావతి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలలో రాష్ట్రం ముందంజ

- కేసీఆర్ కుటుంబానికే కీలక మంత్రి పదవులు
- ఉత్తరాఖండ్ సీఎల్పీ నేత యశ్పాల్ ఆర్య

నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అభివృద్ధి సంక్షేమం కోసం గతంలో సోనియా గాంధీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటిస్తే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కుటుంబంలోని వ్యక్తులకే కీలక మంత్రి పదవులను కట్టబెట్టి మాఫియా రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఉత్తరాఖండ్ సీఎల్పీ నేత యశ్పాల్ ఆర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, అధికారంలోకి వచ్చాక వివిధ రకాల మాఫియాలను ప్రోత్సహిస్తూ అక్రమంగా సొమ్ము గడించారని , రాబోయే ఎన్నికలలో వారిని గద్దె దించేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. సీఎం కేసీఆర్ ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీష్ రావులకు 11 రకాల మంత్రి బాధ్యతలను అప్పగించారని విమ ర్శించారు. పోలీస్, రెవెన్యూ శాఖలను ప్రభుత్వం తమ గుప్పిట్లో ఉంచుకొని ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రశ్నించే వారిని అణిచివేస్తూ .. అక్రమ కేస్తులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించే సందర్భంలో మిగులు బడ్జెట్లో ఉన్న రాష్ట్రం 9 సంవత్సరాల పాలనలో రూ.5 లక్షల కోట్ల అప్పులు చేయడం జరిగిందని, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు. ప్రజల సంక్షేమానికి పారదర్శకంగా ఉండేందుకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీఐ చట్టాన్ని ప్రవేశ పడి తే.. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో దానిని నిర్వీర్యం చేసిందని ఎవరు సమాచారం అడిగినా ఇవ్వడం లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అవినీతి ,అక్రమాలు, దోచుకోవడం, దాచుకోవడం జరుగుతుందని అన్నారు రాష్ట్రంలో ఎనిమిది వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతుల మధ్య భూ సమస్యలు సృష్టించి అధికార పార్టీ నేతలు కార్యకర్తలు డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. బీసీలకు, ఎస్సీలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భూ పంపి ణీ , ఇందిరమ్మ ఇండ్లను అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి నాయకులు డాక్టర్ రాజేష్ రెడ్డి పీసీసీ సభ్యులు బాలా గౌడ్ కోఆర్డినేటర్ కార్తీక్ మునిసిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు , నాయకులు హబీబ్ కోటయ్య లక్ష్మయ్య మిద్దె రా ములు ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారిపర్వతాలు అహ్మద్. చంటి సత్యం, వివిధ మండలాల అధ్యక్షులునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీ ఇస్తే అమలుచేస్తుంది

- గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- లక్షదీప్ పీసీసీ అధ్యక్షుడు హమదుల్లా సయీద్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కాంగ్రెస్ ప్రజలకు మాట ఇస్తే అమలుచేసి తీరుతుందని లక్షదీప్ పీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ మహ్మద్ హమదుల్లా సయీద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రామయ్యబౌలీలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో తిరగబడుదాం తరిమికొడుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హమదుల్లా పార్టీ నేతలతో కలిసి వార్డులో పర్యటించి ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వాలు నెరవేరుస్తున్నట్లు గుర్తుచేశారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, ఆరు గ్యారంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. గ్యారంటీ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాలకు మేలు చేకూరేవిధంగా గ్యారంటీ పథకాలు అమలుచేస్తామని తెలిపారు.



అనంతరం రామయ్యబౌలిలో ఇంటింటికీ తిరిగి గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులు అస్లం భాష, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముది రాజ్, వినోద్ కుమార్ , నాయకులు ఎస్ పీ వెంకటేష్ , చంద్రకుమార్ గౌడ్, సిజే బెనహర్, వసంత, బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్‌అలీ, అవేజ్, ఫయాజ్, జహీర్, మల్లు నర్సింహారెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయానికి వచ్చిన హమదుల్లాను నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు.

క్రీడాకారులకు సన్మానం



బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని చిన్నరేవల్లి వాలీబాల్ క్రీడాకారులను యువ నాయకుడు అభిమన్యు రెడ్డి ఘనంగా సన్మానించారు.. ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వాలీ బాల్ టోర్నమెంట్ లో రాష్ట్ర స్థాయిలో రాణించిన వారిని అభినందించారు.. ఈ నెల 21, 22, 23 తేదీలలో కోయంబత్తూర్ జరిగే జాతీయ స్థాయి ఫైనల్ ఈవెంట్ కప్ గెలువాలని ఆకాంక్షించారు..ఈ సంద ర్భంగా గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వెళ్లిన క్రీడాకారులను శాలువాలతో సత్కరించారు. క్రీడాకారులకు రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల నాయకులు, వైస్ ఎంపీపీ వెంకటచా రీ, చిన్న రేవెల్లి సర్పంచ్ లక్ష్మి చంద్రమౌళి, వెంకట్రాములు గౌడ్. శ్రీనివాసగౌడు, శ్రీనివాసరావు, రామస్వామి, చెన్నరెడ్డి, చిన్నరేవల్లి, సర్పంచ్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయక పూజలో..

రాజాపూర్ మండలం చొక్కంపేట్ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మండపంలో గణపతి ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా వినయ చవితి ఉత్సవాల్లో బీ ఆర్ ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూత్నేపల్లి సర్పంచ్ సేవ్య నాయక్, ఉపసర్పంచ్ నీలమ్మ గ్రామ కో ఆప్షన్ అజీమోద్దీన్, వార్డు మెంబర్ వన్నె రాజు, బోయ రాజు, పార్టీ గ్రామ అధ్యక్షులు యాదగిరి, పార్టీ ఉపాధ్యక్షులు అజీమ్, యూత్ వింగ్ గ్రామ అధ్యక్షులు బోయ రాజు, మంచాల మల్లేష్, కుమ్మరి రాజు, కృష్ణయ్య, సురేష్, రమేష్, బాలరాజ్, శ్రీకాంత్, వంశీ, మణికంఠ, పవన్, యాదయ్య, గ్రామ మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు అంగన్వాడీల కలెక్టరేట్ ముట్టడి

వనపర్తి : సెప్టెంబరు 11న ప్రారంభమైన అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె మంగళవారానికి 9వ రోజు చేరుకుంది. ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనేక రకాలుగా భయభ్రాంతులకు గురి చేసిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు ధైర్యంగా వనపర్తి జిల్లాలో నూటికి నూరుశాతం సమ్మె విజయవంతంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి గోసాల కృష్ణ ప్రసంగిస్తూ సెప్టెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వనపర్తి రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మానవహారం చేసి అక్కడి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత, ప్రాజెక్టు అధ్యక్షులు జి.జ్యోతి, ప్రాజెక్టు నాయకులు భాగ్యలక్ష్మి, అరుణ, విజయ, ఊర్మిళ, విజయ లక్ష్మి, సుమిత్ర, రమాదేవి, పద్మ, అలివేల, ఇంద్ర, ఇందిరా పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా ఉంచుదాం : సర్పంచ్‌లు



మదనాపురం : మండలంలోని దంతనూర్, కొత్తపల్లి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా ఉంచుదామని ఆ గ్రామాల సర్పంచులు శ్రావణి జమ్ములు, అరుణారమేష్ అన్నారు. మంగళవారము గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు ఆయా వీధులలో స్వచ్చత కార్యక్రమంలో భాగంగా దంతనూర్, కొత్తపల్లిలోని మహిళలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతిలో భాగస్వాములమై స్వచ్ఛ గ్రామాలుగా ఉంచుకుందామని సూచించారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను పారేయకుండ ఇండ్ల దగ్గరికి వాహనం వచ్చినప్పుడు చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. అనంతరం వాటి వినియోగంపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు విక్రం గౌడ్, రవి, మహిళలు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు రక్త పరీక్షలు

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం బండారు నగర్లోని రిటైర్డ్ ఉద్యోగుల కమ్యూనిటీ హాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో 45 మంది రిటైర్డ్ ఉద్యోగులకు మంగళవారం రక్తపరీక్షలను నిర్వహించారు. రక్తంలో కొలెస్ట్రాల్, సెరమ్ క్రియాటిన్ లివర్ ఫంక్షన్, కిడ్నీ ఫంక్షన్ టెస్టులు చేపట్టారు. ఆహారం అలవాట్లు మార్పు గురించి అవగాహన కల్పించారు.

క్షయ వ్యాధిపై అవగాహన



వనపర్తి : ఆయుష్ మాన్ భవ "కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా ఆసుపత్రిలోని క్షయ విభాగంలో క్షయ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా టీబీ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా ఇమ్యూనిజషన్ అధికారి డాక్టర్ పరిమళ పాల్గొన్నారు. నీష్ చై టీబీ పోషణ అభియాన్‌లో క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకహారం కింద కోడి గుడ్లు, కందిపప్పు బియ్యం నూనె, ప్రోటీన్స్ పౌడర్ అందిస్తున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు పాటించ వలసిన జాగ్రత్తలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ సీడీ కోఆర్డినేటర్ సాయిరెడ్డి మహేష్, టీబీ కోర్డినేటర్ జోషి, సూపర్ వైజర్‌లు ప్రవీణ్, రత్నయ్య, జయప్రద , ఎల్టీ ప్రశాంతి టీబీ రోగులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల వంటావార్పు



వనపర్తి : సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లే రోడ్డుపై కూర్చొని మధ్యాహ్న భోజనం చేసి నిరసన తెలిపారు. ఉద్యోగ భద్రత, మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, కార్యదర్శి చంద్రశేఖర్ లు ప్రరభుతన్ని డిమాండ్ చేశారుశారు. ఈ కార్యక్రమంలో ఎస్-ఎఎస్సి ఉద్యోగుల సంఘం కోశాధికారి బాలవర్ధన్, వెంకటేష్, సౌమ్య, మహిళా అధ్యక్షురాలు అరుణ, మీడియా ఇంచార్జ్ మహమ్మద్ వహీద్, రవి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ విగ్రహం వద్ద అన్నదానం

పెద్దకొత్తపల్లి : వినాయక చవితి సందర్భంగా బస్టాండ్‌లో నెలకొల్పిన గణేష్ విగ్రహం వద్ద ఉదయం గణపతి పూజలు చేసి అనంతరం శ్రీమాతా లేడీస్ కార్నర్ చిగుళ్లపల్లి శ్రీనివాసులు దంపతులు అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమంలో చేసినందుకు గ్రామస్తులు, చుట్టుపక్కల వారు దంపతులను కొనియాడారు.

రైలు కింద పడి యువకుడి మృతి

మదనాపురం : మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామానికి చెందిన బొగ్గు విష్ణు(31) యువకుడు రైలు కింద పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కొన్నూర్ గ్రామ బొగ్గు విష్ణు ప్రైవేట్ డ్రైవర్‌గా వృత్తిని సాగించే వాడన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మద్యానికి బానిసై కుటుంబాన్నీ పట్టించుకోవడం లేదని సోమవారం ఇంట్లో వారందరూ మందలించారని మనస్తాపం చెందిన బొగ్గు విష్ణు రాత్రి సమయంలో దాదాపు 10.30గంటలకు పక్క గ్రామమైన ద్వారక నగరంలోని బందువుల ఇంటికి వెళ్లినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో తెలిపారు. బంధువులతో బయటకు వెళ్ళి వస్తానని గ్రామ సమీపంలో ఉన్నా రైల్వే పట్టాలపైకి వెళ్లి దాదాపు సోమవారం అర్ధరాత్రి ఒకటిన్నరకు తిరుపతి నుండి సికింద్రాబాద్ వైపుగా వెళ్తున్న సెవెన్ హిల్స్ రైలు కింద పడి మృతి చెందాడన్నారు. మృత దేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్ట్ మార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపారు. మృతుడికి భార్య అనితతో పాటు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నట్లు సూచించారు

బహిర్భూమికి వెళ్లి వ్యక్తి మృతి

రేవల్లి : గోపాల్‌పేట్ మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన సుక్క సురేష్(29) డ్రైవర్ తండ్రి ఎలిసా, సురేష్ సోమవారం రాత్రి 7గంటల సమయంలో బహిర్భూమికని వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో, ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తనకోసం చుట్టు ప్రక్కల వెతుకుతుండగా, ఇంతలో మంగళవారం చింతలయ్య కుంటలో పడి మరణించిన సురేష్‌ను చూసిన కొందరు పిల్లలు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు, భార్య సుక్క చంద్రకళ గోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయ్యగా ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అంగన్వాడీలకు రూ.26 వేల వేతనమివ్వాలి : సీపీఐ(ఎం)

మదనాపురం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రూ.26వేల వేతనమిచ్చి పర్మినెంట్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో మంగళవారము సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేసిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను ఉద్దేశించి మాట్లాడారు. అంగన్ వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10లక్షలు, ఆయాలకు 5లక్షలు ఇచ్చి, ప్రమాద బీమా కింద 5లక్షలు ఇవ్వాలని వెల్లడించారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించి అండగా నిలవాలని సూచించారు. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అదేవిదం గా కాంగ్రెస్ నాయకులు మద్దత్తు తెలిపి మాట్లాడారు. సీపీఐ(ఎం) మండల నాయకులు వెంకట్ రాములు, మొగిలి, కాంగ్రెస్ నాయకులు జగదీష్, రామచంద్రయ్య, కోటేశ్వర్, మహేష్ కుమార్, ఆవుల రాఘవేంద్ర, రామకృష్ణ, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావడమే కాకుండా చివరి ఆయకటు వరకు నీరు అందించడానికి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డివిజనల్ స్థాయి టాస్కోఫోర్స్ బృందంతో కలెక్టర్ భూసేకరణ, భునిర్వాసితులకు పరిహారం, పునరావాసంపై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, రాజీవ్‌భీమా ఎత్తిపోతల రిజర్వాయర్, డిస్ట్రిబ్యూటరి కెనాల్ సర్వే, భూసేకరణపై డివిజన్ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూటి కెనాల్ నిర్మాణం పూర్తి అయితేనే రైతులకు సాగునీరు అందుతుందని అందువల్ల సర్వేతో పాటు అవార్డులు పాస్ చేసి భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం అందించే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఇందుకోసం ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని ఏ రోజు ఎవరు ఎక్కడ సర్వే చేయనున్నారు. ఏ పని పూర్తి చేయనున్నారనేది నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కలెక్టర్ భూసేకరణ విభాగంతో పాటు రెవెన్యూ, ఇరిగేషన్ కలిసి సంయుక్తంగా పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. బుద్దారం, ఘనపూర్‌కు సంబంధించిన డీ7, డీ8పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇరిగేషన్ డీఈలు, సర్వేయర్లను ఆదేశించారు. అవార్డ్స్ పాస్ అయిన వాటిపై ఎప్పటికప్పుడు రికన్సిలేశన్ చేసుకోవాలని సూచించారు. వచ్చే వారం రోజుల్లో కనీసం ఒక ప్రాజెక్టు భూసేకరణ పనులు పూర్తి అయ్యేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా భూసేకరణ అనేది నియమనిబంధనల మేరకు చేపట్టడం జరుగుతుందని, రైతులు సైతం పెద్ద మనసుతో అర్థం చేసుకొని అధికారులకు సహకరించాలని కలెక్టర్ రైతులను కోరారు. అనంతరం కనాయపల్లి, కాంచేరువు పునరావాస కేంద్రాల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. సాధ్యమైనంత త్వరగా అర్హులైన వారందరికీ పునరావాస కేంద్రాల్లో ప్లాట్లు కేటాయించటంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ పి.మధుసూధన్ రావు, డీఈ వెంకటరమణ, దేవి, డీఈలు అబ్దుల్ గఫార్, నరేందర్ రెడ్డి, కిరణ్ కుమార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

చట్టాల అవగాహనతోనే మహిళా సాధికారత

- న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణయ్య



నవతెలంగాణ -వనపర్తి

చట్టాల అవగాహనతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు, సఖి కేంద్రం న్యాయ సలహాదారు దేగల కృష్ణయ్య అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డబ్ల్యూసీ సీఎం డిగ్రీ కళాశాల లో లోక్‌అదాలతో సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళల కోసం ప్రత్యేకంగా పలు చట్టాలను రూపొందించిందని వాటి పట్ల అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపైన అవగాహన పెంపొందించు కుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. చట్టాల వల్ల ప్రజలు తమ హక్కుల ను కాపాడుకునే అవకాశం ఉందని వివరించారు. సమాజ హిత కార్యక్రమాల్లో విద్యార్థులు పాలు పంచుకోవాలని సూచించారు. లోక్‌అదాలత్ సంస్థ ఆధ్వర్యం లో పలు వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తోందన్నారు. వాటిని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సంస్థ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, సఖి కేంద్రము కార్య నిర్వాహకురాలు ఎం.కవిత, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సౌజన్య, కళాశాల ప్రధాన ఆచార్యుడు లక్ష్మారెడ్డి, ఆధ్యాపకులు, విద్యార్థులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

స్వీపర్ల రిలే నిరాహార దీక్షలకు సంఘాల మద్దతు

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ రాష్ట్ర స్కూల్ స్వీపర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ ఈరపాగ గోవిందు, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం నాయకురాలు సైదమ్మ మంగళవారం మద్దతు తెలిపి ప్రసంగించారు. 75ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో 6000మంది పని చేస్తున్నారన్నారు. వనపర్తి జిల్లాలో 195మంది స్వీపర్లు 1993లో అపాయింట్మెంట్ ఆర్డర్ ఉన్నవారికి 4000 రూపాయలు, 1993 తర్వాత అపాయింట్మెంట్ ఉన్నవారికి 1623 రూపాయలు ప్రస్తుతం ఈ చాలీచాలని జీవితాలను వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు గత ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలే అయ్యాయన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ అందరికీ పర్మనెంట్ చేస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో మాట నిలబెట్టుకోలేకపోయిం దన్నారు. దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేయుటకు సిద్ధపడుటలేదన్నారు. వీరందరూ వెట్టి చాకిరి చేస్తున్నారని, వీరికి ఈఎస్ఎఫ్, ఈఎస్ఐ, జీపీఎఫ్ వంటి సౌకర్యాలు లేవన్నారు. వీరిలో చాలామంది చనిపోయారని, వారి స్థానంలో కుటుంబ వారసులు పనిచేస్తున్న వారికి జీతభత్యాలు లేవన్నారు. 60ఏండ్లు నిండిన వారిని తొలగించి వారికి ఎటువంటి ప్రభుత్వం బెనిఫిట్స్ ఇవ్వటం లేదన్నారు. 75 రూపాయల నుండి పనిచేస్తున్న గుర్తించినటువంటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చిన ఫలితం



లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ.27వేల జీతం ఇవ్వాలన్నారు. స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పార్ట్ టైం నిబంధన తొలగించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అన్ని పాఠశాల స్వీపర్‌లో నియామకం చేపట్టాలన్నారు. చనిపోయిన స్వీపర్ల కుటుంబాలకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. 60 ఏండ్లు నిండిన స్వీపర్లకు రూ.15లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాసన్న, ఖాజా, శోభారాణి, ఖయ్యుము, వెంకటయ్య, కురుమన్న, బీజాది, బాలపీర్ పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- కే.వెంకటేశ్వర్లు ఎంప్లాయిస్ వాయిస్ ప్రధాన సంపాదకులు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో కార్మికులు ఇతర వర్గాల శ్రామిక మహిళలు మధ్యతరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉద్యమాలు చేయాలని ఎంప్లాయిస్ వాయిస్ ప్రధాన సంపాదకులు కే.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అచ్చంపేట పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నైజాం నవాబుకు వ్యతిరేకంగా కుల, మతాలకు అతీతంగా జరిగినట్టి పోరాటమన్నారు. నైజాం ముస్లిం రాజు అయిన హిందువులు ముస్లింలు కలిసి నైజాంకు వ్యతిరేకంగా పోరాడారని, నైజాం పాలనలో జాగీర్దార్లు, దేశ్ముకులు, దేశ్ పాండేలు ప్రజలను పీడించి వారితో వెట్టిచాకిరి చేయించినారని వివరించారు. భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడ్డారన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంతం భారతదేశంలో కలవలేదని, 1948 సెప్టెంబరు 17న భారతదేశంలో విలీనం అయిందని అన్నారు. కమ్యూనిస్టుల పోరాట దాటికి తట్టుకోలేక నైజాం నవాబు నెహ్రూ సైన్యాలను ఆశ్రయించి గత్యంతరం లేని పరిస్థితులలో తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసినాడని, విలీనం చేసినా కూడా నెహ్రు సైన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1951 వ సంవత్సరం వరకు జరిగింది అని అన్నారు. ఇట్టి పోరాటాన్ని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం హిందువులకు, ముస్లింలకు జరిగిన పోరాటంగా చిత్రీకరించి విమోచన దినం జరపాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినమని ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క పేరు పెట్టుకొని ఈ ఎన్నికల ముందల ప్రజలను మళ్లీ మోసం చేయాలని కపట నాటకాలు ఆడుతున్నారన్నారు. కానీ తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికీ కమ్యూనిస్టుల వారసత్వమే అని అన్నారు. కమ్యూనిస్టులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4000 మంది చనిపోయినారని వారి ఆనవాళ్లు తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఎర్ర ఎర్రని స్తూపాలై వెలిసి ఉన్నాయి. ఇవే మా కమ్యూనిస్టుల వారసత్వం అని, మీకు ఎటువంటి వారసత్వం ఉందో చెప్పాలని ప్రశ్నించారు. లేకుంటే సాయుధ పోరాటం మీద రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ సుల్తాన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ. నిర్మల, అంగన్వాడి జిల్లా కార్యదర్శి ఎస్. పార్వతమ్మ, రజిత, శాంతమ్మ, అలివేల , ఆశా వర్కర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ కే. రజిత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎల్. దేశ్య నాయక్ పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి వద్దకే వైద్య సేవలు

- జిల్లా వైద్యాధికారి, రెడ్‌క్రాస్ చైర్మన్ డా. సుధాకర్ లాల్

నవ తెలంగాణ-కందనూల్

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటి పరిధిలోని దేశీటిక్యాల వార్డ్ నందు రెడ్‌క్రాస్ సంచారా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, రెడ్‌క్రాస్ సొసైటి జిల్లా ఛైర్మన్ డా.కె.సుధాకర్ లాల్, తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ జనరల్ సెక్రెటరీ మధన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం డిపార్మెంట్ ఆఫ్ ఎంపవరెమెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వృద్దులకు ఇంటివద్దనే సేవలందించేందుకు ఈ రెడ్‌క్రాస్ సంచార వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రతి నెల మీ గ్రామానికి వస్తూ.. క్యాంపు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు





బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడ మందులు అందిస్తామని తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మధన్ మోహన్ మాట్లాడుతూ. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వృద్దులకు వైద్య సేవలు అందిస్తున్నామని నేడు దేశిటిక్యాల వార్డులో నిర్వహించిన సంచార వైద్య శిబిరంలో 90మంది వృద్ధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువతి, యువకులు అందరు అభినందనీయులన్నారు, సమాజంలో అత్యున్నతమైన దానం రక్తదానం అని ప్రతి ఒక్క యువకుడు కచ్చితంగా రక్తదానం చేయలని, రక్తం బయట ఎక్కడ కొనలేరు కాబట్టి అత్యవసర పరిస్థితుల్లో రక్తం కొరతతో ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున యువత ముందుకు వచ్చి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం కొరత లేకుండ చేయాలన్నారు. ఒక్కరు రక్తం దానం చేయడం ద్వారా ఐదుగురు ప్రాణాలు కాపడొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అదికారులు ప్రవలిక, డా. నవీద్, సెక్రటరి సి. రమేష్ రెడ్డి, జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డి. కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు కృష్ణ రావు, పర్యవేక్షణ అధికారి కేశవులు, ఏ.ఎన్.ఎమ్, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నరు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

- ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు



కందనూలు : కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా జరుపుతున్న 5 రోజుల ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించి బిల్లు ఆమోదింప చేయాలని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు మంగి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను మంగళవారం సందర్శించి మద్దతు తెలిపి వారు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మీద పైసా భారం పడదని, ఆర్థిక భారం అసలే ఉండదని, అదనంగా రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం కూడా లేదని అన్నారు. బీజేపీ 30ఏళ్లుగా ఇచ్చిన హామీనే అమలు చేయమంటున్నాం గానీ, గొంతమ్మ కోరికలేమి కాదని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా ఏ కులానికి ఏ మతానికి నష్టం జరగదన్నారు. కనుక ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మొదటి బిల్లుగా ఎస్సీ వర్గీకరణను ఆమోదించాలని డిమాండ్ చేశారు. సాక్షాతూ ప్రధానమంత్రి హామీ ఇచ్చిన ఇప్పటికీ వర్గీకరణ జరగకపోవడం బీజేపీ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశ వ్యాప్తంగా బీజేపీని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఎంఎస్పి జిల్లా కో-కన్వీనర్ దశరథం మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త టైగర్ జంగయ్య మాదిగ, చెన్నయ్య, డొక్క రాజు, రాములు, బోట్కో చంద్రశేఖర్, బాల వెంకటయ్య, మహేందర్, ఉషయ్య, లక్ష్మణ్, విజయ్ కాంత్, కరిగల రాజు, నాగన్న, పి కృష్ణయ్య బాలస్వామి, ఎం బాలస్వామి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ప్రజలు కోరుకుంటే వికారాబాద్ జిల్లాలోకి

మహమ్మదాబాద్: ఉమ్మడి గండేడ్ మండల ప్రజలు కోరుకుంటే మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మహమ్మదాబాద్, గండీడ్ మండలాలను వికారాబాద్ జిల్లాలోకి కలిపేందుకు తన వంతు కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామం నుంచి సుమారు 200 మంది పైగా బైకు ర్యాలీతో గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. గాదిర్యాల్ గ్రామం నుంచి పరిగి వరకు ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు యువకులు సమస్యలను వివరించారు. మహబూబ్నగర్ జిల్లాలో కలపటం వల్ల నిరుద్యోగులు, ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. మహమ్మదాబాద్, గండీడ్ మండలాలను మహబూబ్‌నగర్ జిల్లాలో కలుపుతూ జిల్లాల విభజన సమయంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో రెండు మండలాల్లో కూడా జోగులాంబ జోన్‌లో ఉండడం వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, చార్మినార్ జోన్‌లో ఉంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ. రెండు మండలాల ప్రజలు కోరుకుంటే ప్రజాల అభిప్రాయం మేరకు మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. రెండు మండలాలలో ఉన్న అన్ని గ్రామాల పంచాయతీ తీర్మానాలను వికారాబాద్ జిల్లాలో కలపాలని తీర్మానాలు చేసి ఇవ్వాలని అవి ఇస్తే ముఖ్య మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి,ఉపసర్పంచ్ రామకృష్ణ, ఉపాధ్యాయులు సందొల్ల వెంకటయ్య, దేవనోల్ల హన్మయ్య, గొల్ల గోపాల్, గ్రామస్తులు సందొల్ల చిన్న హన్మయ్య, గణపురం నరసింహారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, హస్నాబాద్ వెంకటరామిరెడ్డి, పుట్టి శంకరయ్య, మహబూబ్ అలీ, చౌదరి చిన్న బుగ్గయ్య, శీలం హన్మయ్య, సందొల్ల భీమయ్య, దేవనొల్ల కృష్ణయ్య, కటికె శ్రీనివాసులు, కె హెచ్.వెంకటయ్య , ఇరివింటి శ్రీనివాసులు, గండిటి చంద్రయ్య, నీరటి గోపాల్, గొల్ల మల్లేష్, సందొల్ల సదానందం, ఈడిగి సురేష్‌పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి

తెలకపల్లి : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆశా కార్యకర్తలు తహసిల్దార్ మురళీమోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం మండల కార్యదర్శి పుష్ప మాట్లాడుతూ ఆశా కార్యకర్తల పారితోషికాలను 18,000 కు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని లేనియెడల సెప్టెంబర్ 25 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 18000 ఇవ్వాలని ఆశాలకు పీఎఫ్ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యము 5 లక్షలు ఇవ్వాలని, ఏఎన్ఎం జీఎన్ఎమ్ పోస్టులలో ఆశలకు ప్రమోషన్స్ ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50వేల రూపాయలు ఇవ్వాలన్నారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులు పరిష్కరించాలని ఆశలకు పని భారం తగ్గించాలని అట్లాగే ఆశాల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల లక్ష్మణ్ మండలం లోని ఆశా కార్యకర్తలకు తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈనెల 25వ తారీకు నుంచి సమ్మెలోకి వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ పుష్పలత భీమాధవి విభారతమ్మ వరలక్ష్మి అంజనమ్మ సుమలత శ్రీలత జి పుష్ప గురువమ్మ పాల్గొన్నారు

సర్పంచి అంత్యక్రియల్లో నాయకులు

ఉప్పునుంతల : మండలం మొల్గర గ్రామానికి చెందిన సర్పంచ్ ఉల్పర శ్రీనివాసులు(50) తన వ్యవసాయ పొలంలో పశువులకు నీళ్ల తాపుతుండగా గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకొని మంగళవారం వారి స్వగృహానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మీ వెంటే ఉంటానని ధైర్యం కల్పించి సర్పంచి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటని, పార్టీ కోసం నిరంతరం తపించే నాయకుడిని కోల్పోవడం దురదష్టకరం అని తెలిపారు. అనంతరం అంతిమ యాత్రలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
నాగర్ కర్నూల్
బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

గురుకుల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

అచ్చంపేట : వనపర్తి, నాగర్‌కర్నూలు జిల్లాల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5, 6, 7, 8, 9వ తరగతులలో మిగిలిన సీట్లకు ఈనెల 23న స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నామని ఆర్‌సీఓ(రీజినల్ కో-ఆర్డినేటర్) వనజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను పీజీ సెట్ పరీక్ష రాసి సీట్లు పొందని ఎస్సీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. వికలాంగులు తల్లి లేదా తండ్రి లేని ఎస్సీ విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. స్పాట్ అడ్మిషన్లకు వచ్చే విద్యార్థులు పరీక్ష హాల్ టికెట్, తల్లిదండ్రుల చనిపోయినట్లయితే వారి మరణ ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఎంవీ ఫౌండేషన్ పరామర్శ

అచ్చంపేట : పట్టణంలో ఆదర్శ నగర్ కాలనీలో నివాసముంటున్న టైలర్ శ్రీను మంగళవారం అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎంవీ ఫౌండేషన్ చైర్మన్ మీసాల విజయ్ వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పరామర్శించిన వారిలో మల్లయ్య, స్వామి, చందు, భాస్కర్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి : ఎమ్మార్పీఎస్

అచ్చంపేట : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌటకాశీం మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణపై బీజేపీ మోసం చేస్తే మాదిగలు తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్, ఎమ్మార్పీఎస్ అచ్చంపేట మండల అధ్యక్షులు ప్రవీణ్, బల్మూర్ మండల అధ్యక్షులు జగదీష్, అమ్రాబాద్ మండల అధ్యక్షులు కొయ్యల వెంకటేష్, ఎంఎస్ఎఫ్ అమ్రాబాద్ మండల అధ్యక్షులు బర్పాటి రాజు, నాయకులు అభిలాష్, సందీప్, విక్రమ్, వంశీ పాల్గొన్నారు.

బంగారు నంది అవార్డుకి పద్మశాలి మహిళ ఎన్నిక



అచ్చంపేట రూరల్ : జాతీయ బంగారు నంది అవార్డుకి పద్మశాలి ముద్దు బిడ్డ జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి, అంజనీ మాత సేవ సమితి ప్రధాన కార్యదర్శి దాసపత్రి శకుంతల ఎన్నికయ్యారని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శకుంతల చేసిన కార్యక్రమాలను, సేవలను గుర్తించి జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ బంగారు నంది అవార్డు-2023 రవీంద్రభారతిలో ఇవ్వడం పద్మశాలీలకు గర్వకారణమన్నారు. ఈ అవార్డును వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు, జబర్దస్త్ కమెడియన్ రఘు చేతుల మీదుగా అందుకున్నారని తెలిపారు. అవార్డు గ్రహీత శకుంతల మాట్లాడుతూ తాను చేసిన కార్యక్రమాలను గుర్తిస్తూ తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు ఇంకా అనేక కార్యక్రమాలను చేయడానికి ఉత్సాహానిస్తుందన్నారు.

సీసీ రోడ్డు వేసి.. మట్టి పోసేది మర్చిచారు



వంగూరు : మండల కేంద్రంలో సీసీ రోడ్లు వేశారు. బాగానే ఉంది కానీ, రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసేది మాత్రం మర్చిపోయారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో క్షేత్రస్థాయిలో దూసుకుపోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ మండల కేంద్రంలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా సీసీ రోడ్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా సంబంధించిన అధికారులు చొరవ తీసుకోకుండా కమీషన్లకు కక్కుర్తిపడి బిల్లులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ఉన్న యంత్రాంగం చొరవ తీసుకొని సీసీ రోడ్లకు ఇరువైపులా మట్టి పోసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మరి కొన్ని చోట్ల సీసీ రోడ్డు వెయ్యటానికి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా లోకల్ ఇసుక వాడినా సందర్భాలు లేకపోలేదు.

'బీసీలకు 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలి'



అచ్చంపేట రూరల్ : కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలని అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 1952లో మహిళా కోడ్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టినారని, కానీ నాటి ప్రధాని నెహ్రూ, పటేల్ ఆ బిల్లును అణచివేసి రిజర్వేషన్ అవకాశం ఇవ్వకుండా కేవలం విడాకులు, విద్యా, వివాహ చట్టం లాంటి అంశాలను మాత్రమే ఆమోదించారని తెలిపారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు, బీసీలకు జనాభా ప్రతిపదికన చట్టసభల్లో రిజర్వేష న్లు కల్పించినందున నిరసనగా ఆనాడే అంబేద్కర్ తన తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి నిరసన తెలిపారని గుర్తు చేశారు. నేడు కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్‌ను ప్రస్తావించడం హర్షించ దగ్గ విషయమన్నారు.

ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

ఊరుకొండ : గణేష్ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా అందరూ కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఊరుకొండ ఎస్ఐ డీ.లెనిన్ సూచించారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా మండపాలలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ తెలిపారు. రాత్రివేళ అర్ధరాత్రి వరకు డీజేలు పెట్టకుండా భజన కీర్తనలు, బొడ్డెమ్మలు, కోలాటాలు వేస్తూ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను వెలువరిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలీసుల అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న మండపాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్న నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుందని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ధర్నాను జయప్రదం చేయండి

వంగూరు : అక్టోబర్ 9న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద వికలాంగుల సమస్యలపై ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో మంగళవారం ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్, జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్, ఉపాధ్యక్షులు దార్ల శ్రీనివాసులు కోరారు. రాష్ట్ర జనాభాలో 12.1శాతం ఉన్న వికలాంగులకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం శాంతియుత పద్ధతుల్లో ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. విధిలేని పరిస్థితుల్లోనే పోరాటానికి దిగామని, జిల్లాలోని వికలాంగులందరూ వికలాంగుల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ పోరాటానికి సహకరించాలని కోరారు. మన భవిష్యత్తు కోసం జరిగే పోరాటానికి మనమంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

'కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి'



కొల్లాపూర్ : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ మోగులాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ ఉదయం 4గంటలకు లేచి పట్టణాలను, గ్రామాలను శుభ్రంగా ఉంచే మున్సిపల్ కార్మికులకు వేతనాల్లో తేడా చూపుతూ కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్క ప్రాంతంలో ఒక మాదిరిగా వేతనాలు అమలు చేస్తున్నారని, కార్మికులు ప్రశ్నిస్తే వేతనాలలో కోత పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల కనీస వేతన రూ.26వేలు అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ నాయకులు జై వెంకటరమణ, ప్రసాద్, రమణ, రాము, ఈశ్వర్, భగవాన్, సతీష్, అర్జున్, జాఫర్, బాలస్వామి, కుర్మయ్య, సాయిలు, చిరంజీవి, మున్నయ్య, గోవిందమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీల నిరసనలు



కొల్లాపూర్ : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అంగన్వాడి కొల్లాపూర్ ప్రాజెక్ట్ కార్యదర్శి కే.నీరజ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మె మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9రోజుల నుండి సమ్మె చేస్తుంటే సమస్యలను పరిష్కారం చేయక పోవడం దురదృష్టకరమ న్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటీటీ చెల్లించాలని, పని భారం తగ్గించాలని సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాత్కాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని ఆమె విమర్శించారు. అదేవిధంగా టీచర్లకు రూ.10లక్షలు, రూ.5లక్షలు హెల్పర్లకు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలన్నారు. గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తక్కువ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల పనులు చేస్తూ అంగన్వాడీలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడి వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 నుండి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, అంగన్వాడీలు లక్ష్మి, చెన్నమ్మ, షహీన్ బేగం, నిర్మల, ఈశ్వరమ్మ, చిట్టెమ్మ, శాంత, సుశీల పాల్గొన్నారు.



అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది. పెంట్లవెల్లి మండల కేంద్రంలో మంగళవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అంగన్వాడీలతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ కార్యదర్శి రమాదేవి, సువర్ణ, గోవిందమ్మ, పద్మ, వరలక్ష్మి, పుష్పలత, నాగలక్ష్మి, వెంకటమ్మ మండలంలోని టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



బల్మూరు : అంగన్వాడి ఉద్యోగుల ప్రధానమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని నిరవధిక దీక్ష శిబిరంలో కండ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కార్యకర్తలు టీచర్లు లీలావతి, జయప్రద, భాగ్య, సునీత, పుష్పలత, ఇందిరమ్మ, పోచమ్మ, పార్వతమ్మ, సుగుణ, పద్మ, బాలమణి, కృష్ణమ్మ, మాణిక్య, అనిత, ఝాన్సీ, కృష్ణమ్మ, సృజన, పద్మ, శ్రీలత ఉన్నారు.

అచ్చంపేట : అంగన్వాడీ టీచర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజులుగా నిరాహార దీక్షలు చేపడుతున్నారు. అందులో భాగంగానే మంగళవారం అచ్చంపేట పట్టణంలో అంగన్వాడీ టీచర్లు చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పార్వతమ్మ, చంద్రకళ, భారతి, సుగుణ, బుషీరా ఉన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చేత అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెను భగ్నం చేయడానికి ప్రయత్నిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు హెచ్చరించారు. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో



అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న 9వ రోజు సమ్మె మోకాలపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఆయన శిబిరాన్ని సందర్శించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు అరుణమ్మ, సుచరిత, మమత, పద్మ, సూర్య, మంజుల, నిర్మల, వెంకటమ్మ, లక్ష్మమ్మ, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరిం చాలంటూ చేపట్టిన నిరవధిక సమ్మెకు మంగళవారం ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్, మాజీ జిల్లా గ్రంథాల య చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ ఎంపీటీసీ దండు నరసింహులు సమ్మె శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ టి.కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, ఎంపీటీసీ రవికుమార్, ఎల్లయ్య, శివశంకర్, ఎల్.లక్ష్మణరావు, గాదరి చంద్రశేఖర్, బదయా నాయక్, దేవరపాక బాలస్వామి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలకపల్లి : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరు ఆగదని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నాగర్‌కర్నూల్ ప్రాజెక్టు కార్యదర్శి డి.చంద్రకళ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరసన సమ్మె మంగళవారం నేటికీ 9వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు చెవిలో పువ్వులు పెట్టి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్, అంగన్వాడీ ఉద్యోగులు జైరా బేగం, సువర్ణ, ప్రభావతమ్మ, సులోచన, జ్యోతి, హబీబా, సువర్ణ, అంజనమ్మ పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి : సీఐటీయూ

◆ ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె

అచ్చంపేట రూరల్ : ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలంటూ ఈనెల 25 నుంచి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎస్.మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్ పిలుపునిచ్చారు. మంగళవారం అమ్రాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసిల్దార్‌కు ముందస్తు సమ్మె నోటీసు ఆశ వర్కర్లతో కలిసి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు వారి సమస్యలను పరిష్కారం చేయాలని హెల్త్ కమిషనర్‌కు, తహసిల్దార్‌కు సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, ఆశా వర్కర్లపై పని భారాన్ని తగ్గించాలని, ప్రమాదం జరిగితే రూ.10లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల డిమాండ్స్ నెరవేర్చాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నామన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 30వేల మంది ఆశా వర్కర్లు సమ్మెబాట పట్టక





తప్పదన్నారు. ఆశా వర్కర్లు కోరుతున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సుల్తాన్, ఆశా వర్కర్లు అమీనా, పద్మ, శ్యామల, శోభ, సాయిలమ్మ పాల్గొన్నారు.

బల్మూరు : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని దఫాలవారీగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, ఈనెల 25 నుండి నిరవధిక సమ్మె చేయబోతున్నామని శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిరసన తెలియజేస్తూ తహసిల్దార్‌కు సమస్యలతో కూడిన సమ్మె నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో ప్రమోదమ్మ, రమాదేవి, లలిత, లక్ష్మి, ఝాన్సీ, విజయ, రాధా, చిట్టెమ్మ, అలివేల, భారతి పాల్గొన్నారు.

కోడేరు : ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఈనె 25 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు మంగళవారం తహసీల్దార్ సైదులుకు మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు పి.శివశంకర్, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మహేశ్వరి, జ్యోతి, కల్పన, శిరీష, రాణి, మణెమ్మ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

◆ కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



కందనూలు : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, అదేవిధంగా ముఖ్యమంత్రి 2022 మార్చ్ 15వ తేదీ ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.2వేల వేతనాలు వెంటనే అమలు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓ గోవిందరాజులుకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ 2022 మార్చి 15న ముఖ్యమంత్రి అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై రూ2వేలు పెంచుతున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా అప్పులు తెచ్చి వంటలు చేస్తుంటే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించకుండా అధికారులు, అదే విధంగా పాఠశాల యాజమాన్యం మధ్యాహ్న భోజన కార్మికులపై అజమాయిషి చేస్తున్నారన్నారు. దాదాపుగా 20ఏండ్ల నుంచి పనిచేస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయల వేతనంతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి వంట చేసి పెట్టిన వారికి బిల్లు రాలేదు దీంతో కార్మికులు అప్పుల పాలై అప్పుల వడ్డీలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడున్న మెనూ కేటాయించిన బడ్జెట్సరిపోవడం లేదు. పైగా కొత్త మెనూ ఫిక్స్డ్ చేస్తూ వెజిటేబుల్ కర్రీ, వెజిటేబుల్ బిర్యాని వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ప్రభుత్వాన్ని నిర్ణయించింది. అదనంగా బడ్జెట్ కేటాయించకుండా కొత్తగా మెనూ పెట్టడం సాధ్యం కాదు కొత్త మెనూ ప్రకారం బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్ తో సహా చెల్లించి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. కొత్త మెనూ సవరించి, భోజన నిర్వహణకు అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించరాదని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీ మీద ఇవ్వాలని సంవత్సరానికి రెండు జతల కాటన్ యూనిఫామ్ బట్టలు ఇవ్వాలన్నారు. సామాజిక భద్రత కల్పించి ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. లేదంటే ఈనెల 28 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజు, పార్వతమ్మ అలివేలమ్మ, చిట్టెమ్మ, గౌరమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, వెంకటమ్మ నరసమ్మ, అనురాధ, కృష్ణవేణి, మంగమ్మ, శశికళ, అరుణ పాల్గొన్నారు.

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాత కలెక్టర్ ఆఫీస్ దగ్గర నాగర్‌కర్నూల్ ఎమ్మార్వో చంద్రశేఖర్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 20 నుంచి నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చినపాక శ్రీనివాసులు, మధ్యాహ్న భోజన కార్మికులు జయమ్మ, అలివేల, గౌసియా, వరమ్మ, పార్వతమ్మ, నాగమ్మ, మన్నెమ్మ, జయలక్ష్మి, నాగమ్మ, బాలమానమ్మ పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఏఈ దాసరి నరేందర్ మృతి

అచ్చంపేట : అమ్రాబాద్ మండలం వెంకటేశ్వర్ల బావి గ్రామానికి చెందిన పంచాయతీరాజ్ ఏఈ నరేందర్ మంగళ వారం అనారోగ్యంతో చనిపోయారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి కడుపు నొప్పితో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ ఉదయం చనిపోయారు. అచ్చంపేట మండలంలో పంచాయతిరాజ్ పలుమార్లు విధులు నిర్వహించారు. ప్రస్తుతం కల్వకుర్తిలో విధులు నిర్వహిస్తున్నారు. నరేందర్ ఏఈ అకాల మరణం కుటుంబ సభ్యులను, శ్రేయోభిలాషులకు తీవ్ర మనోవేదన కలిగించింది. పై అధికారులు, ప్రజాప్రతి నిధులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన





అవినీతికి తావు లేకుండా ఇక్కచ్చిగా విధులు నిర్వహించారని పలువురు చర్చించుకున్నారు. స్వార్థం కోసం ఆరాట పడుతున్న ఈ సమాజంలో నిస్వార్థంతో 25 ఏళ్లుగా ఇంజనీర్‌గా పనిచేశారు. సొంత ఊరు వెంకటేశ్వర్ల బావిలో అంత్యక్రియలు నిర్వహించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ.రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, డివిజన్ కార్యదర్శి ఎల్.దేశ్యా నాయక్, మండల కార్యదర్శి ఎస్.మల్లేష్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ, అమ్రాబాద్ జడ్పీటీసీ డాక్టర్ అనురాధ, తోటి ఉద్యోగులు, యూటీఎఫ్ టీచర్లు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు.

రాష్ట్రం అభివృద్ధి ఒక కాంగ్రెస్‌కే సాధ్యం

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ఒక కాంగ్రెస్‌కే సాధ్యమని, సోనియమ్మ తెలంగాణ రాష్ట్రం ఎంత కష్ట కాలంలో ఏ ఉద్దేశంతో ఇచ్చిందో అలా కల నెరవేరాలంటే మళ్లీ సోనియమ్మ రాజ్యం రావాలని అప్పుడే తెలంగాణ ప్రజలకు విముక్తి, సోనియామ్మ కలలు నెరవేరుతాయని ఏఐసీసీ సీడబ్ల్యూసీ సభ్యులు దేవేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద్ద కార్పాముల గ్రామంలో విజయభేరీలో సోనియమ్మ, రాహుల్ గాంధీ ప్రకటించిన గ్యారెంటీ పత్రాలను మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఇరువురు ఎలాంటి పంతాలకు పోకుండా ఐక్యమత్యంగా ఇంటింటికి తిరుగుతూ సోనియమ్మ ప్రకటించిన భరోసా హామీలు, ఉచిత పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు కలిసి పనిచేయడం చూసి ఇరువర్గాల కార్యకర్తల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఇరువురు నాయకులు కలిసికట్టుగా పని చేద్దాం కాంగ్రెస్‌ను గెలిపిద్దాం అని చెప్పడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. అనంతరం ఇరువురు సీడబ్ల్యూసీ సభ్యులు దేవేందర్ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బాలస్వామి, రాము యాదవ్, కల్వరాల నరసింహ, బాలపీరు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గులాం రసూల్, పెరమాల పల్లి సర్పంచ్ మానస విష్ణువర్ధన్ రెడ్డి, రాజు రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చబోతు శంకర్ పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : తెలంగాణ ప్రగతి కోసం ప్రజల భవిష్యత్తు కోసం రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ వద్ద జరిగిన విజయభేరీ బహిరంగ సభలో ఏఐసీసీ, సీడబ్ల్యూసీ నాయకులు ప్రకటించిన హామీలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని బహిరంగ సభలో ప్రజలకు ఇచ్చిన హామీలు అని విజయకుమార్ రెడ్డి తెలిపారు.

గొర్రెల పంపిణీలో అవకతవకాలను సరిచేయాలి



పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీలో పలు అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మంగళవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పలు గ్రామాల కురువగొల్ల సంఘాల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలోని పశు వైద్యశాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అవగాతవకలపై విచారణ చేపట్టాలని వినతిపత్రాన్ని వైద్యాధికారి డాక్టర్ మధుకు అందజేశారు. అనంతరం ఎంపీపీ పశువైద్యాధికారి డాక్టర్ మధుతో మాట్లాడి ఒక యూనిట్ 20గొర్రెలు ప్లస్ ఒక పొట్టేలు ఇవ్వాలని ఉన్న అలా ఇవ్వకుండా ఒక యూనిట్‌కు 16 గొర్రెలు మాత్రమే ఇచ్చారని ఇది ఎంతవరకు సమంజసం అని పశు వైద్యాధికారి డాక్టర్ మధును ప్రశ్నించారు. వీటిని సవరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపూర్ విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు నర్సింహా, ఎల్.లక్ష్మణ్ రావు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు, పెద్దకొత్త పల్లి ఉప సర్పంచ్ మశన్న, నక్కల పల్లి ఉప సర్పంచ్ మేకల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ తైలి కృష్ణయ్య, జొన్నలబోగూడ మాజీ ఎంపీటీసీలు బద్య నాయక్, దేవేందర్, పెద్దకొత్త పల్లి మాజీ పీఏసీఎస్ చైర్మన్ దేవరపాక బాలస్వామి, వెన్నచర్ల ఎంపీటీసీ దేవరపాగా రవి కుమార్, అదిరాల ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, కవి, రచయిత, గాయకుడు గ్యాదరి చంద్రశేఖర్, ముష్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, ముచ్చపోతు శంకర్,శివ శంకర్, వంగూరీ రామకృష్ణ, డి.జనార్ధన్ ఉన్నారు.

పెంచిన వేతనాలను చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన జీతాలతో పాటు ఏరియాస్ మొత్తం తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం డీఈవో సిరాజుద్దీన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సబ్సిడీ గ్యాస్‌తో పాటు గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించి ఇప్పుడున్న మెను పెంచాలని,అలాగే కార్మికులకు ప్రమాద బీమా ఆరోగ్య భీమా సౌకర్యాలతో పాటు కాటన్ దుస్తులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వంట షెడ్లు నిర్మించి ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేయాలని కోరారు. లేనిచో ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని డీఈవోకి తెలంగాణ మధ్యాహ్న భోజనం యూనియన్, సీఐటీయూ సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో మల్లేశ్వరమ్మ , రాధమ్మ , శశికళ , శేషమ్మ , లక్ష్మి , సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మండలంలోని కోతులగిద్ద గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బుడగల నరసింహులు, బుడగల రామకృష్, చిన్నబాబు లక్ష్మయ్య, గట్టు తిరుమలేష్, చిన్నబావి రంగన్నలి వీరితో పాటు మరికొంత మంది ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుచుటకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. తెలుగు అంజనేయులు, చిన్నబావి మల్దకల్, మజున్, హెచ్ చిన్న నరసన్న, హెచ్ చిన్న, గోవిందు, నడిపి నరసన్న, బద్రీ నాగప్ప, కొండన్న, నరసింహులు, మౌలాన్న, కురువ బొంబాయి మునెప్ప, కురువ మల్లన్న వీరితో పాటు 50 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒక సారి సీఎం కేసీఆర్ ని, నన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రంగస్వామి పాల్గొన్నారు.

అధికారం దక్కదనే చంద్రబాబుని రిమాండ్

- టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఆంజనేయులు



అలంపూర్ : వైసీపీకి 2024 అధికారం దక్కదని గ్రహించి చంద్ర బాబు నాయుడును అక్రమంగా రిమాండ్ చేయించారని టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి ఎస్.ఆంజనేయులు ఆరోపించారు. మంగళవారం అలంపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట టీడీపీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లా డుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమాలు జరిగాయని కేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. 2024 ఎన్ని కల్లో తెలుగుదేశం విజయం సాధించి చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ముజీబ్, అలంపూర్ మండలాధ్యక్షుడు మద్దిలేటి, ఉండవెల్లి మండల అధ్యక్షులు రవికుమార్ గౌడ్, ఐజ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, వడ్డేపల్లి మండల అధ్యక్షులు శివకుమార్ గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి చంద్రశేఖర్ నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విశ్వం, భాస్కర్ లక్ష్మణ్, వీరన్న గౌడ్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రెండు మండపాలను సిద్ధంచేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులు వద్దు మట్టి గణపతులే ముద్దు అనే నినాదంతో విద్యార్థిని విద్యా ర్థులు మట్టి గణపతులను తయారు చేసి, మండపాలలో ఉంచి, సాంప్ర దాయ వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినాయకుని పాటలు, శ్లోకాలు, విద్యార్థులు వినాయకుని జననం,గజాసురుని వృత్తాంతం, నిలాపనిందలు, శ్య మంతక మణి కథను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పండుగలో విశిష్టతలు, ప్రత్యేకతలు ఉన్నట్లుగానే ఈ పండుగలోను అనేక విశిష్టతలు ప్రత్యేకలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు ఈ విద్యాభ్యాస సంవత్సరంలో ఎటువంటి విఘ్నాలు కలగకుండా చదువులో రాణించాలని సూచించారు. కార్యాక్రమంలో పాఠశాల డైరెక్టర్ కే ఎన్.వీ. రవి ప్రకాశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేపెట్టాలి

గట్టు :పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుప్రవేపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర యేసన్న డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గట్టు మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు మంగళవారం నాటికి ఆరవ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ...కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేసి మాట నిలబె ట్టుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయ కులు ఇరవై తొమ్మిదేళ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ముఖ్యమై నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయ కులు బల్గెర ముక్కెరన్న, బీఆర్ఎస్ మండల నాయకులు చాగదోనే వీరేశ్ స్వామి, మిట్టదొడ్డి సర్పంచ్ నర్సింహులు ,ఇందువాసి ఎంపీటీసీ భాస్కర్, తుమ్మల చెరువు ఎంపీటీసీ నర్సింహులు, శాంతన్న, తిమ్మప్ప, గట్టు ఎంపీటీసీ ఎస్. రాము, ఇందువాసి భీమన్న, బల్గెర ప్రతాప్ కుమార్, రాజు, బండారు బాబు,ప్రవీణ్, సంకటి రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

కుర్తిరావుల చెరువులో బీఎస్పీ ప్రచారం

మల్దకల్ : మండలంలోని కుర్తిరావుల చెరువు గ్రామంలో బహుజన సమజ్ పార్టీ పల్లె బాటలో భాగంగా కుర్తిరావులచెరువు గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బలిగేరా రాజు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని , బహుజన సిద్ధాంతాలను వారికి వివరించారు. జ్యోతిరావు పూలె, అంబేద్కర్, కాన్షిరాం కలలు గన్నా రాజ్యం కోసం మనం అందరం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. అదే విదంగా ఓటు చైతన్యంపై ప్రత్యేకంగా మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల లో బహుజన సమాజ్ పార్టీ కి మద్దతూ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువ కులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పీఆర్టీయూటీఎస్ నాయకులు



నారాయణపేటటౌన్ : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మంత్రి క్యాంపు కార్యాలయంలో పీఆర్టీయూటీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాకు సంబంధించిన జిల్లా విద్యాశాఖలో సరైన సిబ్బంది లేనందున పదలీలు, పదో న్నతులు సక్రమంగా సరైన సమయంలో జరగడం లేదని మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి జిల్లాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బది లీలు, పదోన్నతులు సక్రమంగా జరిగే విధంగా చూస్తామని వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు,ఎమ్మెల్సీ కూర రఘూత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ , పీఆర్టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి : సీఐటీయూ

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్
- మోకాళ్లపై నిరసన

నారాయణపేటటౌన్ : అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని, పెరుగు తున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. 9 రోజులుగా మున్సిపల్ పార్కు దగ్గర అంగన్వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వ స్పందించకపోవడం నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర మంగళవారం మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు చేస్తున్నా సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, నాయకులు నవీన్ మద్ద తు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించే వరకు ఈ పోరాటం ఆగదని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడీలు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం దారుణమని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులురాలు సావిత్రి ,శారద, చక్రవేణి, సుజాత, రాణి ,సువర్ణ ,హారిక ,పద్మ, బుగ్గమ్మ లతో పాటు 300 మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.





ఊట్కూర్ : అంగన్వాడీల పర్మినెంట్, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న , సీపీఎం జిల్లా నాయకులు భరత్ కుమార్ డిమాండ్ చేశారు. మక్తల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీల నిర్వాదిక సమ్మె తొమ్మిదో రోజు కొనసా గుతున్న సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యా ప్తంగా 70 వేల మంది అంగన్వాడీలు , హెల్ప ర్లు, మెనీ వర్క ర్లు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ వయస్సును 60 సంవత్స రాలకు తగ్గించాలన్నారు. అంగన్వాడీల భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకోమని, సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమాచార హ క్కు చట్టం జిల్లా నాయకులు నారాయణ మక్తల్ నియోజకవర్గం ఇన్చార్జి సయ్యద్ సైమిల్ సమ్మెకు మద్దతు ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవి ంద్‌రాజ్ , ఏఐటీయూసీ జిల్లా కమిటీ మెంబర్ టీ నరసి ంహ , అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎస్. మం జు ల, డీ. విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్లు గిరిజ, సుకన్య, సురే ఖ,వాణిశ్రీ, సునీత, రాజే శ్వరి, బసవలింగమ్మ,రాధిక, ఉమాదేవి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలివ్వాలని ధర్నా



నారాయణపేట టౌన్ : మహిళా సంఘాలకు రుణాలు మాఫీ చేసి, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని దామరగిద్ద మండల కేంద్రంలో మంగళవారం మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, మండల కార్యదర్శి జోషి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికీ మహిళా సంఘాలకు రుణమాఫీ చేయలేదని,పావలా వడ్డీ అని చెప్పి రూపాయి వడ్డీ కట్టించుకుంటున్నారుని, గతంలో మహిళలు చనిపోతే రూ.30 వేల రూపాయలు దహన సంస్కారాలకు గత ప్రభుత్వాలు ఇచ్చేవని , ఇప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని అన్నారు. అభయాఆస్తం కోసం డబ్బులు కట్టించుకుని ఇప్పటివరకు తిరిగి ఇవ్వలేదని అన్నారు. మహిళలు ఆందోళన ఆందోళన చేస్తున్న పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి, రుణాలనుమాఫీ చేయాలని, అభయాస్తం డబ్బులు వెంబడే వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని కోరారు. బ్రిడ్జి లోన్లు ఇచ్చి వారికి ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్ల కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శివకుమార్, హనుమంతు, మహిళా సంఘాల నాయకురాలు శ్రీవాణి, గోవిం దమ్మ , వీణ, మాధురి, సురేఖ, నవిత ,సత్తి ,ఈరమ్మ ,భూదేవి, సుబద్రమ్మ 400మంది కి పైగా మహిళలు పాల్గొన్నారు.

డీఈఓకు వినతి



నారాయణపేట టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఈ నెల 28 నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నట్లు డీఈఓ మహమ్మద్‌గనికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రంతో పాటు సమ్మె నోటీస్‌ను సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మధ్యా హ్న భోజన కార్మికులకు ప్రభుత్వ కార్డులు ఇవ్వాలని , యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.వంట గదులు నిర్మాంచాలని , వంట పాత్రలు ఇవ్వాలని తదితర డిమా ండ్లతో ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, తెలంగాణ మధ్యాహ్న బోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, నాయకులు రవికుమార్ ముధిరాజ్, మణెమ్మ ,సుశీలమ్మ, మాధవమ్మ, శివలీల తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో హిందీ పండిత్ అభ్యర్థులకు అన్యాయం

నారాయణపేటటౌన్ : తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబోయే డీఎస్సీ- 2023 హిందీ పండిత్ అభ్యర్థులకు జనరల్‌లో ఒక్క పోస్ట్ కూడా కేటాంచకుండా తీవ్ర అన్యాయం చేశారని అభ్యర్థులు హెచ్. నర్సింహా, అరవింద్, మనీల ఆవేదన వ్యక్తం చేశారు.హెచ్ పీటీ అభ్యర్థుల పై ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు.పేట జిల్లాలో విద్యార్థుల లెక్క ప్రకారం 30 నుంచి 50 హిందీ పోస్ట్ లు భర్తీ చేసే అవకాశం ఉన్న పట్టిచుకొక పోవడం వల్ల హిందీ పండిత అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మానవత దృక్పథం తో ఆలోచించి హిందీ పోస్ట్ లు అప్ గ్రేడ్ చేసి న్యాయం చేయాలని కోరారు.





గృహలక్ష్మీ పథకం ప్రొసీడింగ్‌ల పంపిణీ

గండీడ్ : ఉమ్మడి గండీడ్ మండలానికి సంబంధించిన 7 వందల గృహలక్ష్మీ పథకం ప్రొసీడింగ్ లను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు పరిగి ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే లబ్ధిదా రులకు మూడు దశల్లో మూడు లక్షలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. బేస్మెంట్ స్థాయి, స్లాబ్ స్థాయి, పూర్తి నిర్మాణమైన తర్వాత అందుతాయి అన్నారు కార్యక్రమంలోజడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్‌ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,పట్లోళ్ల రమేష్ రెడ్డి,రాజు నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

- స్పీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జీ.ఎస్.రవిప్రకాష్



మల్దకల్ : స్పీడ్ సేవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని మంగళవారం బిజ్వారం గ్రామంలో మన గ్రామం - మన పిల్లలు - మనబడి అనే అప్పగింతల కార్యక్రమం జరిగింది. బిజ్వారం, దాసరిపల్లి, మేకల సోంపల్లి గ్రామాలకు చెందినటువంటి యువకులు, సీఆర్పీఎఫ్ సభ్యులు (చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్) పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని స్పీడ్ సంస్థ మేనేజర్ మధులత జ్యోతి ప్రజ్వలన చేశారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కమిటీ సభ్యులను ఉద్దేశించి స్పీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జీ.ఎస్.రవిప్రకాష్ మాట్లాడుతూ ఒక్కొక్క సీఆర్పీఎఫ్ కమిటీలో 15 మంది సభ్యులు కొనసాగుతారన్నారు. మంగళవారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన బాధ్యతలను మీ సీఆర్పీఎఫ్ సభ్యులకు మా స్పీడ్ సంస్థ నుంచి అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, 6 నుంచి 14 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలను కూలీ పనులకు పిలువకూడదని, వారితో పని చేయించకూడదని తెలియజేయడం, బడి మధ్యలో మానివేసిన పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు. సకాలంలో టీచర్లు పాఠశాలకు వస్తున్నారా లేదా టీచర్లు పిల్లలకు విద్యాబోధన ఏవిధంగా బోధిస్తున్నారని గమనించడం,పాఠశాల గదులను,పాఠశాల పరిసరాలు ఏవిధంగా ఉన్నాయి,పిల్లలకు మధ్యాహ్న భోజనం పౌష్టిక ఆహారం తో కలిగినటువంటి భోజనం ఇస్తున్నారా లేదా తాగునీటి వసతి, బాలికలకు టాయిలెట్ లు ఏవిధంగా ఉన్నాయి, వాటి నిర్వహణపై పరిశీలించడం, ఆ పాఠశాల నందు ఏమైనా సమస్యలు ఉన్నచో స్థానిక సర్పంచ్, జిల్లా ఉన్నత విధారికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడం, ప్రతి సీఆర్పీఎఫ్ సభ్యుడు మనగ్రామం - మన పిల్లలు - మనబడిలి అనే భావన, బాధ్యత ఉండాలన్నారు. అప్పుడే గ్రామంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించగలుగు తామన్నారు. అనంతరం సీఆర్పీఎఫ్ సభ్యులతో (చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్) సభ్యులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించినవారికి మెమెంటోలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్లు, టీచర్లు, వెంకట రమణమ్మ హెచ్ఎం. దాసరిపల్లి హెచ్ ఎం.వెంకట్రాములు, బిజ్వారం గ్రామ హెడ్మాస్టర్ సుందరాజు,మేకల సోంపల్లి హెడ్ మాస్టర్ మల్లి ఖార్జున్, టీచర్లు ఎన్.విజయ్ భాస్కర్,ఆంజనేయులు, శ్రీలత, నాగరాజు, గోవింద్, ఎంపీటీసీ వెంకటన్న, మధు, దాసరిపల్లి సీర్పీఎఫ్ కన్వీనర్ చేపల రవి, మేకల సోంపల్లి సీర్పీఎఫ్ కన్వీనర్ కుర్వ అంజి, బిజ్వారం సీర్పీఎఫ్ కన్వీనర్ రాజు, స్పీడ్ సంస్థ సిబ్బంది వీరన్న, రాజశేఖర్, నవీన్, శంకరమ్మ విమల, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, విదార్థులు పాల్గొన్నారు.

నేటినుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

ధన్వాడ : బుధవారం నుంచి నిర్వహించనున్న మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెను మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియ హెచ్-80, ఏఐటీయూ నాయకులు వెంకటేష్ కోరారు. చలో నారాయణపేట కలెక్టర్ ముట్టడానికి కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, సమస్యలను పరిష్కరించేంత వరకు పోరాడుతూనే ఉండాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం భోజన కార్మికులు నాయకురాలు లక్ష్మమ్మ మాట్లాడారు.



పీఎస్ఈని పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్: ఫోటో సిమిలర్ ఎంట్రీ (పీఎస్ఈ) సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి ఫారం-6 ద్వారా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.. వచ్చిన వాటిని ఆన్లైన్లో పొందుపర్చాలని ఆదేశించారు. మంగళవారం చివరి రోజు ఉన్నందున ఎన్ని దరఖాస్తుల పెండింగ్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫారాలు అన్ని పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. డబుల్ ఎంట్రీ ఉంటే ఒకసారి చెక్ చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, తహసీల్దార్ రాణా ప్రతాప్, ఎలక్టోరాల్ సిబ్బంది, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

బాలల సమస్యలను .. మెనిఫేస్టోలో చేర్చాలి వినతి



మహబూబ్ నగర్ : బాలల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం కొన్ని అంశాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టోలో పెట్టాలని కోరుతూ జవహర్ లాల్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ ఎన్.సుదర్శన్ సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లక్షదీప్ పీసీసీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు అహ్మదులిల్లా సయాద్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యాహక్కు చట్టంపై మానటరింగ్, ట్రిబ్యూనల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఫీజుల నియంత్రణ, మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేలా పర్యవే క్షించాలని, అకాడమిక్ సిలబస్, కరిక్యులమ్ సురక్షితంగా ఉంచాలని వినతిలో విజ్ఞప్తి చేశారు. అనంతరం సుదర్శన్ లక్షదీప్ పీసీసీ అధ్యక్షుడు, తదితర నాయ కులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులు అస్లాంబాష, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, జవహర్ బాలమంచ్ జిల్లా కోఆర్డినేటర్లు లక్ష్మీనారాయణ, ప్రసాద్, రవి పాల్గొన్నారు.

సాయిసాకేత్ రెడ్డిని కలిసిన డీ.ఆర్ శ్రీహర్ష బృందం



ధరూరు : గద్వాల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ధరూర్ మండల కేంద్రం నుంచి డియర్ హర్ష మిత్ర బృందం ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడికి పూల బొకే , నోట్ బుక్స్ అందించారు. గద్వాల్ నియోజకవర్గంలో యూత్ ఆధ్వర్యంలో జరుగుచున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ శ్రీహర్ష యూత్ సభ్యులు, రాములు, దుబ్బన్న, తిమ్మప్ప, జున్ను, చిన్న, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

ఊట్కూర్ : ప్రభుత్వ స్థలంలో దారి ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ సతీష్ కుమార్‌కు గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తిప్రస్ పల్లి గ్రామ సర్పంచ్ సుమంగళ ఒక ప్రకటనలో తెలిపారు. చెరువు కట్టపై వెళ్లే దారి చూయించి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే గణేష్ నిమజ్జనం చేయడానికి దారి లేకపో వడంతో ఇబ్బందికరంగా మారిందని, పండించిన పంట ఇంటికి తీసుకు రావాలన్న దారి లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న వాటిని నిమ జ్జనం దృష్టిలో ఉంచుకొని సమస్యను గుర్తించి ప్రభుత్వ స్థలంలో దారి చూయిం చాలని కోరినట్లు తెలిపారు.

రెండుతలల గొర్రెపిల్ల జననం

క్రిష్ణా : మండలంలోని ముడుమల్ గ్రామంలో రెండు తలల గొర్రె పిల్ల జన్మించింది. గ్రామానికి చెందిన కురువ వెంకటేష్ గొర్రెలను పెంచుతుండగా, అందులో ఒక గొర్రెకు మంగళవారం రెండు తలల గొర్రె పిల్ల పుట్టింది. దీంతో ప్రజలు ఆ గొర్రె పిల్లను చూసేందుకు పెద్దఎత్తున తరలివస్తున్నారు.